THE ANDHRA PATRIKA (WEEKLY EDITION) MADRAS

ప్రకటన

పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలకు అగ్రసైలింగ్ కార్యదర్శిగా గుడివాడలోని శ్రీ టి చలమయ్యగారిని నియమించితిమని తెలుపు సంతసించుచున్నాము ఇన్‌స్పెక్టర్లు, స్పెషల్ ఏజంట్లు, ఏజంట్ల ఉద్యోగములకు దరఖాస్తులు వారికి పంపవలెను

ప్రెసిడెన్సీ లైఫ్ యిన్‌స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్
నం 11, ఖరీదు వీధి, మద్రాసు 1

ఆంధ్రపత్రిక

318002

ది ఫ్రెండ్స్ కినిమత్ కార్పొరేషన్
గవర్నమెంటు రిజిస్టర్డు నెం 461
మూడవరం, రాపర్ల, అమ్మనబోలుపోష్టు, ఒంగోలు తాలూకా, గుంటూరుజిల్లా
మొత్తం నిర్ణయం 85,000, బ సంఖ్య 1252 టిక్కెట్టు 1 కి రు 0-6 0
ముగింపు తేదీ 25-6 51 డ్రా 11-7-51
ఏజంట్లకు కమీషన్‌తో ప్రత్యేక బహుమతులు లభవు ఏజెన్సీలకు నేరే వ్రాయుడు
మేనేజర్లు — 1 యం వెంకటేశ్వర్లు, 2 పి వి సుబ్బయ్య

Regd No M, 5745 సంపుటం 38 సంచిక 69 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO ఆదివారం 10—6—1951 వెల 2 అణాలు

కొరియాకు అమెరికా రక్షణ శాఖ కార్యదర్శి రాక

తెలంగాణాలో ఉద్యమ విరమణకు కమ్యూనిస్టు పార్టీ పరతులు

ఎన్నికల కార్యక్రమాన్ని వివరిస్తూ కేంద్రకమిటీ ప్రకటన

బొంబాయి, జూన్ 8 తెలంగాణా పోరాటాన్ని జయప్రదంగా సాగించడానికి మార్గాలు కనుగొనడానికిగాను తెలంగాణాసమస్యను పునః పరిశీలించ భారత కమ్యూనిస్టుపార్టీ నిశ్చయించింది తెలంగాణా రయితుల కోర్కెల విషయమై ప్రజలలో ప్రచారం చేయవలసిందనీ, తెలంగాణాలో అనుసరించ బడుతూవున్న నిర్బంధ విధానాన్ని సైనికుల ఘోరలత్యాచారాలను ప్రతిఘటించడంలో కార్మికుల, కర్షకుల ప్రజల సహకారమును సమీకరించవలసినదనీ కమ్యూనిస్టుపార్టీ శాఖలను, సభ్యులను కోరుచు ఒక ప్రకటనను నేడు పార్టీవారు గావించారు

రయితులు పాలుచేస్తూవున్న భూములన్నీ వారి చేతులలోనే వుండవలెననీ, రయితులు నుండి బలవంతంగా లాక్కొన్న భూములను తిరిగి వారివశం చేయవలెనని ప్రకటన కోరుతున్నది తెలంగాణాయందలి రాజకీయ ఖైదీలందరినీ విడుదల చేయాలని, కమ్యూనిస్టు పార్టీపై నిషేధం తొలగించాలనీ, పోయుధదళాలన్నిటినీ ఉపసంహరించు కోవాలనీ, హోంగార్డు దళాలను రద్దు చేయాలని ప్రకటన కోరుతున్నది 'రయితుల యోగక్షేమాలను, ప్రజల యోగక్షేమాలను రక్షించి పోషించు ఉద్దేశ్యమునేను, తెలంగాణాలో తిరిగి శాంతి నెలకొల్పు ఉద్దేశంతోను ఈసమస్యను రాయబారముల మూలకంగాను, సమాధానమార్గం ద్వారాను పరిష్కరించ కమ్యూనిస్టుపార్టీ కృషిచేస్తున్నది" అని ప్రకటన తెలుపుతున్నది హైదరాబాదుసంస్థానాన్ని విచ్ఛిన్నంచేసి, దానిని ఆంధ్ర మహారాష్ట్ర కర్ణాటక భాషా రాష్ట్రాలలో కలిపివేయాలని ప్రకటన కోరుతున్నది

నైజాం ప్రభుత్వాన్ని కూలదోయడానికి తెలంగాణా పోరాటం జరుపుతున్నదన్న భావాన్ని కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సంఘం కాదించిన ఈ ప్రకటన తిరస్కరిస్తున్నది నిజాం ప్రభుత్వాన్ని కూలదోయడానికి ఈ పోరాటం జరగడంలేదని, మధ్యయుగ మరాఠీ భూస్వామ్య పద్ధతివల్ల రయితులకు కలుగుతున్న బాధను తొలగించడానికి ఈ పోరాటం జరుగుతున్నదనీ ప్రకటన స్పష్టం చేస్తున్నది ఈ భూస్వామ్య పద్ధతి అంతమైనప్పుడే ప్రజలకు కడుపునిండా అన్నము చేతినిండా పని వుంటుందని, దేశం స్వేచ్ఛతోను, సౌభాగ్యంతోను అలరారుతూ వుంటుందని ప్రకటన చెప్పుతున్నది తెలంగాణా ప్రజలకు తిరిగి పూర్వస్వాతంత్ర్యాలు చేకూర్చాలనీ, నిజామ్ కుటుంబ భవిష్యత్తును నిర్ణయించడానికి పరిపాలనా అధికారము పునఃపరిశీలించి ఎన్నికలైన రాజ్యాంగపరిషత్తును యేర్పరచాలని ఆంధ్ర మహా ధిపై నిషేధం తొలగించాలని ఈ ప్రకటన కోరుతున్నది

కమ్యూనిస్టుపార్టీ విధానంపై ప్రకటన

కేవలము ఒక్క పార్లమెంటరీ పద్ధతులవల్ల మాత్రమే దేశము ప్రజాపక్షంగా మారదని, భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ మహాసభ పార్టీ విధానమును స్పష్టీకరించడం ప్రకటనలో చెప్పుతున్నారు సూక్ష్మరాజ్యాంగ విధానాన్ని ప్రజలు అమలుచేయ ఆరంభించగానే కల్లబొల్లి ప్రాథమిక హక్కులను రాజ్యాంగ విధానము నుండే తొలగించి వేశారని వారు అంటున్నారు పార్టీ నూతన కార్యక్రమము రష్యా కార్యక్రమమనిగాని, చైనీస్ కార్యక్రమమని గాని చెప్పలేదనీ, ఈ రెండింటి లక్షణాలు జానిలో వున్నవని, దీనితోబాటు వివిధ దేశాల ప్రత్యేక విలక్షణ పరిస్థితులను గూడ పార్టీవారు విచారణలోకి తీసుకొన్నారని ప్రకటన చెప్పుతున్నది కమ్యూనిస్టు పార్టీ నూతన పంథా కార్మికులను కర్షకులను రైతులు చేయుటని ప్రకటన చెప్పుతున్నది దేశము నందలి ప్రజా ఉద్యమము దేశము నందలి అసంతృప్తితో సమముగా అభివృద్ధి కాలేదని, పార్టీ బలహీనతే యిందుకు కారణమనీ, అభ్యుదయ శక్తులన్నిటినీ ఏకం చేయడానికి పార్టీ ప్రాధాన్య మివ్వాలని ప్రకటన కోరుతున్నది ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీ పోటీ చేయాలనుచున్నది ప్రజా సామాన్యంతో ఏకముకావలె పనుచున్నది కార్మికులను ఏకము చేయవలసిన ఆవశ్యకతను ప్రకటన స్పష్టంచేస్తున్నది అటంబాంబును నిషేధించే ఉద్దేశంతోను, ఆయుధబలాలను, సైనిక ఖర్చును తగ్గించే ఉద్దేశంతోను ఇండియా పాకిస్థాను సింహళాలు ఒక శాంతి సంధి చేసికొనేటట్లు చూచేందుకు గూడా పార్టీ కృషిచేస్తుందని ప్రకటన చెప్పుతున్నది

తెలంగాణాలో కమ్యూనిస్టు పరిస్థితి

బాలామట్టుకు చక్కబడిందని ముఖ్యమంత్రి అభిప్రాయం

హైదరాబాదు, జూన్ 8 "తెలంగాణాలో కమ్యూనిస్టు పరిస్థితికి సంబంధించి బాలమట్టుకు పరిస్థితి చాలావరకు చక్కబడినదనే నా అభిప్రాయం" అని హైదరాబాదు ముఖ్యమంత్రి యం కె వెల్లోడిగారు నేటి ఉదయం ఆంధ్రపత్రిక విలేకరితో మాట్లాడుతూ చెప్పారు. "ఇంకా అక్కడక్కడా కొద్ది కొద్ది సంఘటనలు జరిగే, జరుగుతూనే ఉండవచ్చునుకాని, తెలంగాణాలో జరిగే అన్ని సంఘటనలూ కమ్యూనిస్టులు కాని స్తున్న దురంతాలే అనడానికి వీల్లేదు వాటిలో చాలాభాగం వ్యక్తిగత కక్షలవల్ల మరి తదితర కారణాలవల్లా నెలరేగిన బాధలుగా కనిపిస్తున్నాయి అధికారిరీత్యా మాకు వస్తున్న వర్తమానంకూడా అలాగే నిరూపిస్తున్నది

ఇదివరకూ హైదరాబాదునుంచి తెలంగాణాలోనికి కుప్పతెప్పలుగా ఆయుధాలూ, ఆయుధ పరికరాలూ మందుగుండు సామగ్రి వచ్చిపడుతూ వుండేది కాని, హైదరాబాదు సి ఐ డి పోలీసువారి ఉత్సాహ శ్రద్ధల ధర్మమా అని అలాంటి చాటుమాటు రవాణా యిప్పుడు బందయిపోయింది

అయితే, కమ్యూనిస్టు సమస్యల తాలూకు ఇంకొక చెడద ఇప్పుడు ప్రభుత్వంవారిని దొదుర్కొంటున్నది

తెలంగాణాలో కొన్ని కొన్ని ప్రాంతాలయందు కొందరు కొందరు పెద్దభూస్వాములూ, బనియాలూ, మార్వాడీలూ కమ్యూనిస్టులకు డబ్బిచ్చి తమ్ములంగా 'శాంతిని కొంటున్నారు ఈరూపంగా వారి బారిని పడకుండా తాము తప్పించుకోవచ్చునుగదా అని వీరి అభిప్రాయం వారితో పూసుకొని తిరుగుతూవుంటే తాము సురక్షితంగా ఉండవచ్చునని వీరి తలంపు

తమకు భద్రత కోసమని కొంత కొంతమంది పటేళ్లుకూడా కమ్యూనిస్టులకు డబ్బిచ్చినట్లు కూడా వార్తలు వచ్చాయి ఈ అలవాటు మానివేసి, తమకేమ రక్షణకు శాంతిభద్రతల బలాన్ని గనుక వస్తుకుసే పరిజ్ఞానం ప్రజలపాటించి నట్లయితే, తెలంగాణాలో కమ్యూనిస్టు కల్లోలాలను అణచడంలో ఇంకొక అడ్డంకి దాటినట్లవును ఇకపోతే - ప్రస్తుత హైదరాబాదు పరిపాలనా వ్యవస్థలో ఇప్పుడేమీ మార్పు ఉండబోదు ఏమైనా మార్పు వస్తే ఎన్నికల తర్వాతనే

అంటూ వెల్లోడిగారు ఉద్ఘాటించారు

యుద్ధవ్యూహం గురించి సేనానులతో రహస్య చర్చలు

టోకియో, జూన్ 8 అమెరికా రక్షణశాఖామంత్రి జనరల్ జార్జి సి మార్షల్ తలవని తలంపుగా ఈరోజున విమానంలో కొరియా చేరుకుని, ప్రస్తుతం యుద్ధరంగంలో ఉన్న సమితి బలాల అధిపతిని కలుసుకున్నారు అనంతరం జనరల్ మార్షల్ కొరియాలోని మిత్ర దేశాల సైన్యాధిపతులందరితో రహస్య సమావేశం జరిపారు ఈ సమావేశంలో సమితి సర్వసైన్యాధ్యక్షుడు జనరల్ మత్యూ రిడ్జివే అమెరికా అష్టమ సైన్యాధిపతి లెఫ్టినెంట్ జనరల్ జేమ్సు వాన్ ఫ్లీట్, మూడు కామన్వెల్తు రాజ్యాల బ్రిగేడీర్లు పాల్గొన్నారు

జనరల్ మార్షల్ అమెరికానుండి కొరియా రావడాన్ని చాల రహస్యంగా ఉంచారు దక్షిణ కొరియాలో పరిగా యుద్ధరంగానికి పనుకక జరిగిన సైన్యాధిపతుల రహస్య సమావేశం గురించిన వార్తలేమీ తెలియలేదు

సమాచారవంతరక పత్రికా విలేకరులతో ప్రసంగిస్తే జనరల్ మార్షల్ ఇలా చెప్పారు - "88 వ అక్షాంశ రేఖకుగాని, అట్టి ఇతర పరిజ్ఞాలకు ఇప్పుడెట్టి ప్రాధాన్యమూ లేదు అత్యంత ప్రయోజనకరమైన విధంగా సమితి బలాలను ఉపయోగించడం జరుగుతుంది 88 వ అక్షాంశరేఖకు ఇప్పుడు యెట్టి విలువ కాని లేదు"

యుద్ధ విరమణ జరుగుతుందా అని ప్రశ్నించగా ఆయన ఇలా సమాధానం చెప్పారు "ఈ విషయం గురించి మీరు మాకోసేటుంగనుకాని, చాపకేలేనుకాని ప్రశ్నించాలి వస్తున్నారు"

జనరల్ మార్షల్ ఇంకా ఇలా చెప్పారు "కొరియా యుద్ధంలో పాల్గొంటున్న ఇతర సమితిసభ్య దేశాలకూడా కొరియాకు సయిన్యాలు పంపగలవని ఆశిస్తున్నాను ప్రస్తుతం ఇదే విషయంలో కృషి జరుగుతున్నది" అయితే అధ్యక్షు అమెరికన్ సైన్యాలను కొరియా పంపడం గురించి చెప్పడానికి ఆయన నిరాకరించారు

ఆయన ఇలా అన్నారు - "యుద్ధ రంగంలోని సైన్యదళాల పరిస్థితిని, అమెరికన్ సైన్యాలు అనుసరిస్తున్న రోజేడన్ విధానాన్ని స్వయంగా పరిశీలించే నిమిత్తం నేను కొరియాకు వచ్చాను ఈ రెండు రాకు సంతృప్తికరంగా ఉన్నవి"

కొరియా యుద్ధంలో ప్రతిష్టంభన ఏర్పడినదా అని ప్రశ్నించగా మార్షల్ ఇలా వ్యాఖ్యానించారు:-"గ్రీసులో కూడా ప్రతిష్టంభన నెలకొన్నదనే అందరూ భావించారు. కాని జనరల్ వాన్‌ఫ్లీట్ అక్కడి ప్రతిష్టంభన అంతంచేయ గలిగారు ప్రాయః ఆయన ఇక్కడి ప్రతిష్టంభనకూడా తొలగించవచ్చు పెర్లిన్ విషయంలో కూడా అదేవిధంగా జరిగినది"

సమితిబలాల కొత్తదాడి సంభవమట

వాషింగ్టన్, జూన్ 8 జనరల్ మార్షల్ ప్రయాణం ఫలితంగా సమితిబలాలు కొరియాలో కొత్తదాడి ప్రారంభించ వచ్చునని దక్షిణకొరియాకు సన్నిహితంగా ఉన్న వర్గాల వారు చెబుతున్నారు

ఆయన ప్రయాణానికి యుద్ధపరిస్థితులే కారణమని తెలుస్తున్నది సమితి సూచన సర్వసైన్యాధిపతి జనరల్ రిడ్జివేకు పంపడానికి గాను కొత్త ఆదేశాలు తయారు కాకున్నట్లు అమెరికా పరాష్ట్ర మంత్రి జనరల్ మార్షల్ తనతో తీసుకుని వెళ్లి ఉండవచ్చునని కొన్ని వర్గాలవారు విశ్వసిస్తున్నారు అయితే ఈవిషయం అధికారరీత్యా దృఢపడలేదు

జనరల్ మార్షల్ రిడ్జివేతో యుద్ధ విరమణ సంధినూదనపై చర్చించి ఉండవచ్చునని ఇక్కడివారు భావిస్తున్నారు

కాని, మార్షల్ ప్రయాణానికి శాంతి సంధి సూచనలేమీ కారణంకాదని ఎచిసన్ ఈరోజున సెనేట్‌లో చెప్పారు

ఉత్తర కొరియనులతోను, చైనా కమ్యూనిస్టులతోను శాంతి రాయబారాలు జరపడానికికాని, జపాన్ శాంతిసంధితోకాని మార్షల్ ప్రయాణానికి ఎట్టి సంబంధమూ లేదని ఒక ప్రముఖ అమెరికన్ రాయకుడు ప్రకటించాడు

లండన్ వర్గాలవారి వ్యాఖ్య

లండన్, జూన్ 8 కొరియా వివాదం పరిష్కరించడానికి ప్రస్తుతం జరుగుతున్న సంప్రతింపులే జనరల్ మార్షల్ కొరియా ప్రయాణానికి కారణమని ఇక్కడి రాజకీయ వర్గాలవారు విశ్వసిస్తున్నారు.

కొరియా యుద్ధపరిస్థితిని స్వయంగా పరిశీలించి, యుద్ధ విరమణ ప్రతిపాదనలపట్ల సైనా కమ్యూనిస్టుల వైఖరి తెలుసుకునే ప్రయత్నంలో ఆయన కొరియా వెళ్ళారట

అల్లరులను అణచివేయడంలో పౌర అధికారులకు సైన్య సహాయం

కొత్త శాసనం చేసే విషయమై ప్రభుత్వాలోచన

న్యూఢిల్లీ, జూన్ 8 దేశంలో సంక్షోభాలు ప్రజ్వరిల్లితే వాటిని అణచివేయడానికి సైనికశాసనానికీ, సాధారణ పౌరశాసనానికీ మధ్యస్థంగా వుండే ఒక కొత్త శాసనాన్ని ప్రవేశపెట్టాలని భారతప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు ఈవేళ యిక్కడ అధికారిరీత్యా ప్రకటించబడింది

అవసరంవస్తే ప్రస్తుతం వున్న సాధారణ శాసనం కిందనే పౌర అధికారులు మిలిటరీ సహాయం అర్థించవచ్చు, కాని యీ శాసనంలో వున్న ఒక పెద్ద చిక్కు మిలటరీ, అవతల కొంపలంటుకుపోతూవుండనీయండి, రక్తపాతమే జరుగుతూండనీయండి, ఏమాజస్ట్రేట్‌తోకూడా వచ్చి అనుజ్ఞ ఇస్తేనే తప్ప, మిలిటరీ స్వతంత్రించి కాల్పులు జరపటం కూట అలా వుండేగా చివరికి అరెస్టులుకూడా చెయ్యటానికి వీల్లేకుండా వుంది, 1950 ఫిబ్రవరి నో హూజాలాలో మతకలహాలు జరిగినప్పుడు ఈ విషయం బాగా అనుభవానికి వచ్చింది, అప్పుడుకూడా శాసనసంబంధమైన ఈచిక్కువల్లనే సైనికులు కోక్యం కల్పించుకొని కూడా అల్లరులను అణచటంలో తగినంతగా తోడ్పడకపోయినారు

ఇలాంటి అవాంతర పరిస్థితుల్లో మిలిటరీకొన్ని ప్రత్యేకాధికారాలు ఇవ్వటం అవసరం అని ప్రభుత్వం భావిస్తున్నది ఆ ఉద్దేశ్యంతోనే ఇప్పుడీ కొత్తబిల్లు తయారు చేయబడింది మిలిటరీ పౌర అధికారుల పర్యవేక్షణ క్రింద వుంటూనే కొన్ని కొన్ని పనులు స్వతంత్రంగా చేయడానికి ఈ బిల్లు అవకాశం కల్పిస్తున్నది

అంతరంగికంగా శాంతిభద్రతలను కాపాడే కార్యభారత ఒక్క పోలీసులే వహించాలంటూ సర్దార్ పటేలు 1949 లో శాసన సభలో చేసిన ప్రకటన ఇప్పటికీ చెల్లుతుందనీ, "అవాంతర పరిస్థితుల్లో" మిలిటరీని పిలిపించినప్పుడు వారికి ఇవ్వబడే అధికారాలేమిటో విస్పష్టంగా నిర్వచించడం మంచిదే ఈ బిల్లు పుట్టకొచ్చినదని అధికారులు జోక్కి చెబుతున్నారు

1950 ఫిబ్రవరినుంచే ప్రభుత్వం ఇలాంటి బిల్లు ఒకటి తయారుచేస్తూ వచ్చినట్లు ప్రభుత్వం బిల్లు ముసాయిదాను తయారుచేసి అభిప్రాయాల నిమిత్తం వివిధరాష్ట్ర ప్రభుత్వాలకు పంపింది ఇంతవరకు ఏ కొద్ది రాష్ట్రాలనుంచి మాత్రమే ప్రత్యుత్తరాలు వచ్చాయి.

చైనా టిటోయిజం

ఆ సంగతి తనకు తెలియదని అచిసన్

వాషింగ్టన్, జూన్ 8. చైనాత్రి టిటోయిజం పెరుగుతున్నట్లుగాని, రష్యా అధిపత్యం పట్ల జాగుప్సా కలుగుతున్న చిహ్నాలు వున్నట్లుగాని తనకు ఏమాత్రము తెలియదని అచిసన్ సెనేట్ సంఘంముందు మాట్లాడుతూ చెప్పడినారు

"కమ్యూనిస్టు చైనాకు సమితిలో ప్రాతినిధ్యం కల్పించడం అన్న విషయాన్ని అమెరికా టిటో చేసినపక్షంలో, ఆసమస్య అంతర్జాతీయ న్యాయస్థానం ముందు పోవచ్చునని అన్యాయస్థానం తీర్పును విప్పా అంగీకరిస్తుందని ఆయన అన్నారు.

జాతీయచైనా విమానబల పునర్నిర్మాణం

అమెరికా ఆలోచనలు

తైపే, జూన్ 8: ఫార్మోజాలో వున్న జాతీయ చైనా విమానబలాన్ని పూర్తిగా కొత్త పద్ధతులలో జెట్ ఫైటర్ బలంగా మార్చడానికి అమెరికా ఆలోచనలు చేస్తున్నది

ఈ విషయాన్ని చాంగ్‌కైషేక్ మిలిటరీ సలహాదారుడు, మేజర్ జనరల్ విలియంకర్టిస్ నేడు వెల్లడిచేశారు ఇందునిమిత్తం అమెరికా 16 మిలియన్ డాలర్లుగూడా కేటాయించి వున్నదని ఆయన అన్నారు

ఇంతేగాక, ఫార్మోజాకు 64 మంది చైనానిక సలహాదార్లను పంపడానికి అమెరికా అంగీకరించింది ఇందులో 16 మంది అప్పుడే ఫార్మోజా చేరుకున్నారు

దక్షిణపర్షియాలో బ్రిటిష్ ప్రతికూల భావం హెచ్చుచున్న సూచన

నూనెకంపెనీ స్వాధీన పర్చుకోడానికి అహ్వాజ్‌కు పరిశ్రమ నిర్వహణ సంఘ సభ్యుల రాక

టెహరాన్, జూన్ 8 ఆంగ్లో-ఇరానియన్ నూనె కంపెనీకర్మాగారాలను వశంచేసుకొనే నిమిత్తం పర్షియా ప్రభుత్వం ఒక మేనేజ్‌మెంటుబోర్డును నియమించింది ఆ బోర్డు నేడు ఖుజిస్థాన్ రాజధాని యైన అహ్వాజ్ నగరం చేరుకున్నది

ఈ బోర్డులో ముగ్గురు సభ్యులువున్నారు వారు డా॥ అలీ అవాదీ ఇంజనీర్ బయాట్ ప్రొఫెసర్ మహ్మద్ హస్సాఫే ఈ హస్సాఫే బోర్డునుంచి రాజీనామా చేస్తారన్న వదంతులు ప్రబలాయిగాని, ఆయనకూడా నేడు పై ఇద్దరి సభ్యులతోను అహ్వాజ్ చేరుకున్నారు

ఇది ఇట్లావుండగా నూనెకంపెనీ మూసివేయబడ్డ ఎరిక్ డ్రేక్ నేడు టెహరాన్‌కు, కంపెనీ ముఖ్య ప్రతినిధి రిచ్చర్డ్ సెడ్డాన్‌ను కలుసుకుని ఆబాదన్ పరిస్థితులను వివరించి చెప్పే నిమిత్తంవచ్చారు కంపెనీ ప్రతినిధివర్గం సోమవారంవాడు టెహరాన్‌కు తరుంది

ఖుజిస్థాన్‌లో బ్రిటిషువారంటే విరోధ భావంతీవ్రంగా కనుపిస్తున్నది ఇప్పుడు మేనేజ్‌మెంటుబోర్డు నిర్మాణం, నూనె మిషన్ రాక ఇవన్నీ, ఈ పరిస్థితి ఎట్లా మారుస్తాయో అని టెహరాన్ రాజకీయ వర్గాలవారు భయపడుతున్నారు గాని, భాధ్యతగల ఉద్యోగులెవ్వరు పరిస్థితి విషమించి అల్లరులకు దారితీస్తుందనిమాత్రం భావించడంలేదు

ఇవ్వాళ్లో రేపో పర్షియా, బ్రిటిషు విదేశాంగమంత్రి నూనె పరిశ్రమను జాతీయం చేయడంలో అన్యాయంగా వ్యవహరించిందని తెల్పుతూ పంపిన ఉత్తరానికి, జవాబును అందజేయగలదని, ఇంద లో నూనె కంపెనీ నడపడికను పర్షియా తీవ్రంగా విమర్శించిందని అభిజ్ఞులు పేర్కొంటున్నారు

ఇండియాకు ఆహారధాన్యం. ప్రపంచ దేశాలప్రభుత్వాలకుఉత్పత్తిదార్లఅభ్యర్థన

మెక్సికో, జూన్ 8 "ఇండియాలో ఆహారకొరత తీర్చే నిమిత్తం ఉచితంగా గాని, చవుకధరలకు గాని ఆహారధాన్యాలు, ఇతర ఆహార పదార్థాలు సరఫరా చేయ"మని తమ తమ ప్రభుత్వాలను అభ్యర్థించడానికి ఇక్కడ జరిగిన అంతర్జాతీయ వ్యావసాయిక ఉత్పత్తిదారుల సమాఖ్య సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు నిశ్చయించారు

ఈ సమాఖ్య అయిదవ వార్షిక సమావేశంలో 12 దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు ఆహార కొరత తీర్చడానికి సహాయం చేయమంటూ ఇండియా చేసిన అభ్యర్థన ప్రజాస్వామ్యదేశాలకు, ప్రపంచంలోని వ్యవసాయదారులకు ఒక సవాలే అని ప్రతినిధులు చెప్పారు ఈ సమావేశంలో బ్రిటన్, అమెరికాలు కూడా పాల్గొన్నవి

ప్రస్తుతం అమెరికా కాంగ్రెసు పరిశీలిస్తున్న ఇండియా ఆహార ధాన్యాల బిల్లును సత్వరమే ఆమోదించి, దానిని అమలు పరచమని అమెరికా ప్రభుత్వాన్ని కోరడానికి కూడా ప్రతినిధులు నిశ్చయించారట

కెనడా, ఆస్ట్రేలియా, న్యూజీలాండు దేశాల పార్లమెంటులలో కూడా ఇట్టి బిల్లులు ప్రవేశపెట్టడం జరుగుతున్నట్లు వారు పి టి ఐ విలేఖరితో చెప్పారు

ఆహారధాన్యాలు, గోధుమపిండి, పండ్లు, పాలపొడి సరఫరా చేయడానికి, ఆహార ధాన్యాలు ఆహారపదార్థాలుకొనేనిమిత్తంవ్యవసాయ దారులవద్దనుండి విరాళాలు సేకరించి డబ్బు పంపడానికి ప్రయత్నాలు జరుగుతాయని సమావేశంలో ప్రకటించబడినది

ఈ సమాఖ్యలో ప్రాతినిధ్య మున్న ఉత్పత్తిదారుల సంఘాలు తక్కువ ధరలకు ఇండియాకు ఆహార ధాన్యాలు విక్రయించి వాటిని ఇండియాకు రవాణా చేయమని తమతమ ప్రభుత్వాలను ఇదివరకే కోరుతున్నవి ఈ విషయంలో ప్రపంచ బ్యాంకు, సమితికి చెందిన ఇతర సంస్థలు ఆహార వ్యవసాయ సంఘంతో సహకరించి కృషి చేయాలని కూడా ప్రతినిధులు కోరుతున్నారు. తక్కువ ధరలకు ఆహార ధాన్యాలు సరఫరా చేసే నిమిత్తం అంతర్జాతీయ గోధుమ ఒడంబడికను కొంతకాలం వరకు రద్దు చేయవలసిన అవసరం ఏర్పడితే ఆయా దేశాల ప్రభుత్వాలే ఆనష్టం భరించాలని ప్రతినిధులు అభ్యర్థిస్తున్నారు.

భారతదేశంలో తిండికొరత తీర్చడానికి తమ సంస్థలు కాయకష్టులూ తోడ్పడగలవని ఈవేళ యిక్కడ వ్యవసాయ ఉత్పత్తిదార్ల అంతర్జాతీయ సమాఖ్య సమావేశంలో ఆస్ట్రేలియా కెనడా న్యూజీలాండ్ల ప్రతినిధులు హామీయిచ్చారు

ఇండియా ఆహార ధాన్యాల బిల్లు

సోమవారం అమెరికా సెనేట్ అంతిమ నిర్ణయం

వాషింగ్టన్, జూన్ 8 అమెరికా సెనేట్ ఈరోజున ఇండియా ఆహార ధాన్యాల బిల్లుపై అంతిమంగా ఓటింగు జరిపే కార్యక్రమాన్ని సోమవారంవరకు వాయిదావేసినది

సెనేట్‌లో ఈబిల్లు నిర్వహిస్తున్న డెమోక్రాట్ సభ్యుడు జైగిలెట్ అస్వస్థతగా ఉన్న కారణంచేత దానిపై అంతిమ నిర్ణయాన్ని వాయిదా వేయవలసి వచ్చినది

నియోజక వర్గాల విభజన ఉత్తరువు

న్యూఢిల్లీ, జూన్ 8: నియోజకవర్గాల విభజనసరించి అధ్యక్షుడు చేసిన ఉత్తర్వుకు సభ్యులు ప్రతిపాదించిన సవరణలపై పార్లమెంటు ఈవేళ సుదీర్ఘ చర్చ సాగించింది, ప్రొద్దుటి సమావేశంలో ఒక్క ఉత్తర ప్రదేశ్, పంజాబు రాష్ట్రాలు తప్ప తక్కిన అన్నిరాష్ట్రాల నియోజకవర్గాలను స్వల్ప సవరణలతో సభ్యులు ఆమోదించారు మిగిలిపోయిన పై రెండు రాష్ట్రాల నియోజకవర్గాల మీద మధ్యాహ్నం సమావేశంలో చర్చ ప్రారంభం అవుతుంది

ఆంధ్రలో నియోజక వర్గాలు విభజించిన పద్ధతి చాలా అన్యాయంగా వుందని ఎన్ జి రంగాగారు ఆక్షేపించారు దీనికి కళా వెంకట్రావుగారు సమాధానమిస్తూ ఈ నియోజక వర్గాల జాబితాను ఎన్ జి రంగాగారు మొదట ఆమోదించి వుండిన్నీ ఇప్పుడిలాంటి ఆరోపణ చేయటం విచిత్రంగా వుందని అన్నారు.

పశ్చిమ బెంగాల్ నియోజక వర్గాలకు మిహిర్‌లాల్ ఛటోపాధ్యాయగారు ప్రతిపాదించిన సవరణలన్నీ సభవారిచే తిరస్కరించబడినవి

అనంతరం సమావేశం మధ్యాహ్నానికి వాయిదా వేయబడింది

వరంగల్లు జిల్లాలో కమ్యూనిస్టు దుండగాలు

కాస్త హెచ్చినట్టు వార్తలు

హైదరాబాదు జూన్ 81 మే 81 తో అంతమైన షష్ఠంతోబాల్లో వరంగల్లు జిల్లాలో జరిగిన నేరాల సంఖ్యయందు కొద్దిగా పెరుగుదల కనిపించినట్టు వార్తలు వచ్చాయని ఇక్కడి అధికారవర్గాలవారు ఇవాళ చెప్పారు ఈ పెరుగుదల ముఖ్యంగా నుబుసు తాలూకాలోని దుండగుల చర్యల మూలంగానే జరిగినదా అని చెప్పబడుతున్నది

పోలీసువారు జరిపిన తీవ్రమైన దాడుల మూలంగా ముగ్గురు దుండగులు కాల్చి చంపబడినారు, వేలరూపాయల విలువ చేసే పశువులు దొరికిపోయాయి

ప్రస్తుతం ములుగులో కూడా పరిస్థితి అదుపులోకి వచ్చినట్లు అభిజ్ఞవర్గాలవారు చెప్పుతున్నారు

కొరియా యుద్ధ విరమణకు

ట్రిగ్వీలీ ప్రతిపాదనపట్ల సమితిసభ్య దేశాలసుముఖత

సమితికేంద్ర కార్యాలయం, జూన్ 8 88 వ అక్షాంశరేఖ పరిహద్దుగా కొరియా యుద్ధం అంతంచేయాలంటూ తాను చేసిన ప్రతిపాదనపట్ల సమితి సభ్య దేశాలు వెలిబుచ్చిన అభిప్రాయాలు చాల సంతృప్తికరంగా ఉన్నవని సమితి ప్రధాన కార్యదర్శి ట్రిగ్వీలీ నేడు ప్రకటించారు సమితి సభ్య దేశాలు ప్రస్తుతం కొరియా యుద్ధాన్ని అంతం చేసే మార్గాలపై సంప్రతింపులు జరుపుతున్నాయని కూడా ఆయన చెప్పారు

సమితి పత్రికావిలేఖరుల సంఘం చేసిన అల్పాహార విందులో ప్రసంగిస్తూ ట్రిగ్వీలీ ఇంకా ఇలా చెప్పారు 'కొరియా యుద్ధం నిలుపుచేయడానికి గాను కొత్త సూచనలు చేయడానికి తగిన సమయం వచ్చినదని నేను క్రిందటివారం ఒట్టావాలో చెప్పాను

"88 వ అక్షాంశరేఖ ప్రాంతంలో యుద్ధం నిలుపు చేసినట్లయితే, 1950 జూన్ 25, 27 తేదీలలోను జూలై 27 తే చేసిన తీర్మానాలలో ప్రకటించబడిన భద్రతా సూత్రాలలో సాధించినట్లు కూడా అవుతుందని నేను అన్నాను అయితే యుద్ధ విరమణ శాంతరం ఆప్రాంతంలో అంతటా శాంతి భద్రతలు నెలకొల్పే నిమిత్తం రాయబారాలు ప్రారంభించవలసి ఉంటుంది

'సమితిలో ఒడంబడిక పడుర్పుకుని, రక్తపాతం నిలుపుచేయడానికి సంసిద్ధం గా వున్నట్లు ఉత్తర కొరియనులు, వారి సహచరులు సూచించినట్లయితే యుద్ధ విరమణ జరిగేటట్లు చేయడం సాధ్యమనికూడా నేనువివరించాను

కొరియాకు అమెరికా రక్షణ శాఖ కార్యదర్శి రాక

తెలంగాణాలో ఉద్యమ విరమణకు కమ్యూనిస్టు పార్టీ పరతులు

యుద్ధవ్యూహం గురించి సేనానులతో రహస్య చర్చలు

జాతీయచైనా విమానబల పునర్నిర్మాణం

అల్లరులను అణచివేయడంలో పౌర అధికారులకు సైన్య సహాయం

వరంగల్లు జిల్లాలో కమ్యూనిస్టు దుండగాలు

కొరియా యుద్ధ విరమణకు ట్రిగ్వీలీ ప్రతిపాదనపట్ల సమితిసభ్య దేశాలసుముఖత

ప్రకటన

మా "ఎం ఏ పి స్వీట్సు" మిఠాయిలు ఆంధ్ర, ఉత్తర సర్కారులు - వర్తమండలములు - హైదరాబాదు స్టేటు, ప్రాంతములలోని మా ఖాతాదారులకు, అభిమానస్తులకు, వ్యాపారస్తులకు అందుబాటులో వుండేందుకున్న, కవాణా సౌకర్యాలకున్ను మేము ఒక అమ్మకపు డిపో (Sales Depot) ను విజయవాడ పట్టణములో 11—6—1951 వ తేదీనుండి స్థాపించుచున్నాము సరుకుకొరకు గాని యితర వివరములకు గాని ఈ దిగువ చిరునామాకు వ్రాసి తెలుసుకోగలందులకు కోరుచున్నాము

మేనేజరు,
ఎం ఏ పి యిండస్ట్రీస్ సేల్సు డిపో,
చల్లపల్లి బంగాళా, ఏబారు రోడ్డు, విజయవాడ.
కృష్ణా జిల్లా

మొక్కపాటివారి హాస్యరచనలు

మొదటిసారి పుస్తకాలుగా వచ్చాయి వస్తున్నాయి ఇంకా కొన్ని,
ముందు తెప్పించండి చదవండి

బారిస్టర్ పార్వతీశం (మొదట

కార్బైడ్ గాస్ లాంతర్లు

ధరలు తగ్గింపబడినవి

పదేండ్లు గ్యారంటీ యివ్వబడిన శ్రేష్ఠమైన కొత్త లాంతర్లు నుంచి దేదీప్యమానమైన కాంతి కలవి వెంటనే ఆర్డరు యివ్వండి ఖరీదు రు 18/- పోస్టేజి ప్యాకింగు రు 5/- రెండు వారాల తర్వాత ఖరీదు రు 36/-లు అవుతుంది

STANDARD W Co
Post Box No 288
CALCUTTA 1

కావలెను

మా 'రెడీమేడ్ టీ' కి (పాలు, చక్కెర, టీ కలిసి వుండును) ఏజంట్లు కావలెను సెలవు రు 250/-లు అంతకు మించి జీతంగాని, కమిషన్‌గాని యివ్వబడును వివరములకు A T Products, P B No, 1460 Delhi 6

అప్పులు

సరళమైన షరతులమీద అప్పులు యేర్పాటు చేయబడును మీకు కావలసిన అక్కరలను తెలుపుతూ ఇంగ్లీషులో వ్రాయండి
G S Monga Ltd
Post Box No 119 BARODA

ప్రకటన

సోడా వాటర్ సామానులకు అనగా గాస్ నీలండర్లు ఎక్సెన్సులు, కార్కర్, గ్రాన్‌కార్కులు, సీసాలు, రసాయనములు, లేబిల్సు వగైరాలకు మాతో లావాదేవీలు జరపండి ధరలు మిక్కిలి ఆకర్షణీయమైనవి నేటి ధరల జాబితాలకు వ్రాయండి
Messrs Mukherjee & Sons,
3 Ezra Street Calcutta 1
(Tel add Tardasu, Calcutta)



ASSOCIATED Agencies
Opp Imperial Bank,
Main Rd KAKINADA
పరిశోధిత్త టూరిస్టు సినిమాలు మావద్ద అమ్మకమునకు, అద్దెకు దొరకును

ఔనా? "ఆశ" అనేదే అయుర్దాయం
నమండి!! 'నిరాశ'ను తూలంగొటి మా చికిత్స పొందండి !! చిరుము మొదలుకొని పొరకసువువరకు అమోఘమైన మందు—!!
రెడ్డి అండ్ కో [రిజిస్టర్డు]
గోపాలపురం తూ॥ గో॥ జిల్లా
వయా : తణుకు



పై చెప్పబడిన వ్యాధి యెన్ని సంవత్సరముల నుంచియున్నను యెంత పోడవున్నను వేంచి యున్నను ఏ వయస్సులోయున్నను గ్యారంటిగా బాగుచేయబడును
పి సుబ్రహ్మణ్యం,
పరిశోధకులందు పైచదివిన
177 గోవిందప్పనాయకన్ వీధి మద్రాసు 1



గంటల పంచాంగం

ఖర సం॥ జ్యేష్ఠ శు॥ పంచమి
1951 సం॥ జూన్ 10 ఆదివారం
ఆ॥ పంచమి ప 9-37 అర్ధరాత్రి సా 6 50 వర్జ్యం ఉ 6-29 ల 8-15 కు
శు॥ షష్ఠి జూన్ 11 సోమవారం
సో॥ షష్ఠి ప 11-9 మఘ రా 8 47 వర్జ్యం ప 7-48 ల 9-32 కు

ఆంధ్రపత్రిక

ఒరుసేయని మొనరించిన సరసత
యుప్రియము తన మనంబున కగు శా
పొదుంకు కవిసేయుటకిని వరాయణము
వరదమదర్మవరమును శెల్లన్ (మహాభారతము)

ఖర సం॥ జ్యేష్ఠ శు॥ పంచమి
ఆదివారం

"ఆంధ్రరాష్ట్రము"

ఆంధ్ర ప్రజాపార్టీ నాయకులు ఆంధ్రరాష్ట్రము విషయమై ఇటీవల విశేషశ్రద్ధ చూపుచుండిరి జూన్ మొదటి వారమున విజయవాడలో సమావేశమైన ప్రజాపార్టీ కౌన్సిల్ ఆంధ్రరాష్ట్ర నిర్మాణమునకు కేంద్ర ప్రభుత్వము తక్షణము చర్యతీసుకొనవలెనని తీర్మానించెను ప్రస్తుత జనాభా నిష్పత్తినిబట్టి చెన్నపట్టణము విషయమై నాయకత్రయ నివేదిక సూచనను నవరింప వలసియుండునని హెచ్చరించెను ఆంధ్రప్రజాపార్టీ ఉపనాయకుడు రంగాగారు పండిట్ నెహ్రూ ప్రతిపాదించిన రాజ్యాంగ శాసన సవరణ బిల్లుకు ఆంధ్రరాష్ట్ర నిర్మాణమును గురించి ఒక సవరణను సూచించిరి ఎన్నికలు పూర్తియై, కేంద్రము నందును, రాష్ట్రము లందును సుస్థిర ప్రభుత్వములు ఏర్పడువరకు భాషా రాష్ట్ర నిర్మాణము విషయమై ఏమి జరుగదని నెహ్రూ ప్రభృతులు స్పష్టము చేసిరి.

ఎన్నికల అనంతరమైనను కాంగ్రెస్ భాషారాష్ట్ర నిర్మాణము విషయమున ఇప్పటికంటె అనుకూలమైన విధానమును అవలంబించునని విశ్వసించుటకు తగిన ఆధారములు లేవు కాంగ్రెసు ఎన్నికలసంఘము తయారుచేయు 'ఎన్నికల ప్రణాళిక' యందు భాషారాష్ట్ర సమస్యపై కాంగ్రెస్ అభిప్రాయమును విస్పష్టము చేయుట అవసరమని కొందరు కాంగ్రెస్ ప్రముఖులు సూచించిరి ఇందుకు కాంగ్రెస్ కార్యవర్గము సమ్మతింపవచ్చును అంతమాత్రమున యెన్నికలు పూర్తి అయినవెంటనే ఆంధ్ర రాష్ట్రము ఏర్పడగలదని ఆశించుటకు వీలు లేదు

రాజోపు ఎన్నికల సందర్భమున ముఖ్యముగ ఆంధ్రలో వివిధరాజకీయ పక్షములు ప్రత్యేకాంధ్రరాష్ట్ర నిర్మాణమునకు ఎక్కువ ప్రాధాన్యమిచ్చును సోషలిస్టు, కమ్యూనిస్టు పక్షములు భాషారాష్ట్రముల నిర్మాణమునకు సుముఖముగ నుండుటంగాక, సాధ్యమైనంత శీఘ్రముగ అట్టినిర్మాణము జరుగవలెనని ఉద్ఘాటించుచుండెను ఆంధ్ర ప్రజాపార్టీ విధానము మొన్నటి తీర్మానమువలన, హైద్రాబాదులో ఆంధ్ర ప్రజాపార్టీ నాయకుడు శ్రీప్రకాశం పంతులుగారి ఉపన్యాసము వలన స్పష్టమగుచున్నది

రాష్ట్ర నిర్మాణమునకు సంబంధించినంతవరకు ఆంధ్రలోని రాజకీయ పక్షములన్నియు ఒకే విధానమును అనుసరించుట అవసరమని, వాంఛనీయమని రాష్ట్ర నిర్మాణ సందర్భమున జరిగిన వివిధ ప్రయత్నములు స్పష్టము చేసెను నాయకత్రయ నివేదిక విషయమున ఆంధ్ర నాయకుల మధ్యనె ఏకాభిప్రాయము లేకుండుట రాష్ట్ర నిర్మాణమును వాయిదా వేయుటకు కేంద్ర ప్రభుత్వమునకు మంచి సాకు దొరికెను ఇప్పటికీ పరిస్థితులందు మార్పున్నట్లు కన్పించదు అసలు ప్రజాపార్టీనాయకులలో కూడ ఈ విషయమై ఏకాభిప్రాయమున్నట్లు కన్పించదు

శ్రీ ప్రకాశం పంతులుగారు హైద్రాబాదులో ప్రసంగించుచు, ధార్ కమిటి నివేదిక మేరకు చెన్నపట్టణము ఆంధ్రుల, తమిళుల సమష్టి నగరముగ నుండవలెనని సూచించిరి ప్రత్యేకాంధ్ర రాష్ట్రమునకు హైదరాబాదు ముఖ్య నగరముగ నుండవలెననుసూచనపై తమయభిప్రాయమును తెల్పుచు, ఆంధ్రులు చెన్నపట్టణమే తమకు ముఖ్యపట్టణముగ నుండవలెనని కోరుచున్నందున ఈ హైద్రాబాద్ ప్రసక్తిలేదని చెప్పిరి విశాలాంధ్రస్థాపన, చెన్నపట్టణము ఆంధ్రులకు, తమిళులకు ఉమ్మడినగరముగ ఏర్పడుట యందు విశ్వాసముగలవా రెవ్వరూ ఇట్టి ప్రకటన చేయరు లోగడ నాయకత్రయ నివేదికను విమర్శించుచు పంతులుగారి అధునాతన ఆజ్ఞలలోనుండిన రాష్ట్రకాంగ్రెస్ సంఘము విశాలాంధ్రకు హైద్రాబాదు రాజధానిగ నుండవలెనని, ఆంధ్రులకు ప్రత్యేక రాజధాని ఏర్పడువరకు చెన్నపట్టణమె ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కేంద్రముగ నుండవలెనని తీర్మానించియుండెను. నేడు పంతులుగారు వెల్లడించిన అభిప్రాయములు అందుకు విరుద్ధముగానున్నవి, భిన్నముగనున్నవి చెన్నపట్టణమె ఆంధ్ర రాష్ట్రమునకు రాజధానిగ నుండవలెనని ఆంధ్రులు కోరుచున్నట్లు తెలంగాణా ప్రజలు భావించిన విశాలాంధ్ర ఉద్యమమునకు తీరని నష్టముకలుగును విశ్వ విద్యాలయ కేంద్రముగ నుండవలెనని తీర్మానించియుండెను. నేడు పంతులుగారు వెల్లడించిన అభిప్రాయములు అందుకు విరుద్ధముగానున్నవి, భిన్నముగ న

ఆంధ్రపత్రిక ★ సారస్వతానుబంధం

1951 సం॥ జూన్ 10-వ తేదీ, ఆదివారము

యావద్భారత పోటీలో మూడవ బహుమతిపొందిన కథ

పఠాన్

కథకులు • శ్రీ వి యస్. మీనన్

అరాచకం పిచ్చిలేవడితో తాండవమాడు తోంది, ఏవంకచూచినా హత్యాకాండలూ, బూటలూ, గృహదహనాలూ, తెరిపి లేకుండా సాగిపోతున్నాయ్ మతంపేర మానవుణ్ణి మానవుడు హత్యచేయటం, పాడిపటం, కరవటం, చించటం, చీల్చటం,హిందువులూ, ముస్లిములూ -ఒకరిపాడ ఒకరికి కనుపించితే చాలు కత్తిబారాలు రోడ్లమీద కారాకుల్లా డుల్లి పోతున్నాయ్ మానవ హుంకారికత అవిధంగా దగ్ధపటలమై మట్టిగలిసిపోతోంది

ఆ హత్యాకాండలోనుంచియించుమించు ప్రాణాలు దక్కించుకుని బయటపడ్డామనే అనుకున్నాం హిందువులూ, సిక్కులూ భారతదేశానికి వచ్చేయ్యడానికి మకాముగా యేర్పాటుచేసుకున్న కాందిశీక కేంద్రానికి చేరుకున్నాం పోమవారంనాడు, సైనికరక్షణలో అందర్నీ పరిహద్దు దాటించటానికి యేర్పాట్లు జరుగుతున్నాయ్

ఈ స్థితిలో ఢిల్లీలోని మా ప్రధాన కార్యాలయంనుంచి, హఠాత్తుగా, ఒక తంతివార్త వచ్చింది ఢిల్లీలో చెలరేగిన గృహదహనాలలో, ఢిల్లీలోని మా ప్రధాన కార్యాలయంలోవున్న రికార్డులన్నీ తగులడిపోయాయట నేను లాహోర్ వదలి పెట్టి బయట జేరవలసిన తప్పనిసరిపరిస్థితి యేర్పడితే, లాహోరు కార్యాలయంనుంచి ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన పత్రాలన్నిటినీ, ఏవిధంగా నైనాసరే, తప్పకుండా చెంట తీసుకుని వల సిందిగా ఆ తంతివార్తలో వున్నది.

నాకు రెటూతోచడేదు లాహోరులో మా కార్యాలయం, ప్రధానమైన ముస్లిం ప్రాంతంలో వుంది అక్కడికివెళ్ళి కైల్సు తీసుకురావటానికి ప్రయత్నించట మంటే, నేనూ, మృత్యువుతో చెలగాటానికి దిగటమే

కాని వెళ్ళకపోతే ఏమిజరుగుతుంది?— నేను, యీ నౌకరీలో ఇరవైయేళ్ళపాటు గా పనిచేస్తున్నాను. ఫారిన్ సమాప్తి దగ్గర్నుంచి, యీ ప్రాంతానికి ప్రధానాధికారి హోదాలో వచ్చాను ఇరవై సంవత్సరాలపాటు తిన్న ఉప్పు పులుసూ యింతలో మరిచెయ్యగలా?

రాత్రి పదిగంటలు దాటింది, నా కుర్రాడూ, భార్యా పగలంతా అలసిపోండి గాఢంగా నిద్రపోతున్నారు కుర్రాడు, పట్టు దారాలతో తయారుచేసిన పక్కబల్లమ్మీద గుండెలపమీద్రుతుకు నిద్రపోతున్నాడు అక్కడున్న రెండుమూడు జాజికాయ పెళ్ళ పెట్టెల్ని ఒకచోటికిలాగి పక్కగాఅమర్చి దానిమీద వొత్తులాగా, చినిగిపోయిన కంబళిముక్కతుచుకుని, కాళ్ళు డొక్కలోకి ముడుచుకు పడుకుంది, నా భార్య ఆ కాయ్యపెట్టెలమీద మంగళాభాగంలో కాస్త స్త్రీత్వంచేసి తెల్లగావున్న తన పాదదారిని, నేను పడుకోవటానికి ఏర్పాటుచేసింది

నిద్రపోతున్న ఆ యిద్దరు అప్రమత్తంగా తక్కుతుణం దిసులుగాచూచి తిప్పనిసరి బ్యాతిగా నెమ్మదిగా కాళ్ళీడ్చుకుంటూ బయటికి వచ్చేశాను

ఎక్కువసేపు ఆలస్యంగా నెమ్మకుండాఅన్నీ సరదకాలమారా చేసుకున్నాను టార్చిలైటూ, అయిదుగుళ్ళ రివాల్వరూ, కోటు జేబులో వేసుకున్నాను సైకిలుమీద బయలు దేరాను ఫ్రాక్టరీవీధుల్లో తిరుగుతూ పోతున్నాను బాగా చీకటిగా వుండటంచేత

కేశ సంపదకు

రీటా కుదళ్లకు జీవమునిచ్చి నిగనిగలాడు నిడుపాటి కురులను పెంచే అద్భుతమైన హెయిర్ టానిక్; తలవెండ్రుకలు రాలుట, నెరయుట, చుండ్రు, బట్టతల మొదలైన కలుగు వ్యాధులకు రీటా అమోఘమైనది. మీరు కూడ నేటినుండియే రీటా వాడుడ.

రీటా

హెయిర్ టానిక్

తొందరగాపోవటానికి వీలు గాలేదు

ఆ విధుల్లో అక్కడక్కడి పక్కలు నా సైకిలుమీదికి యెగబడటం మొదలుపెట్టాయి ఒకచోట, రోడ్డు మలుపుతిరగబలసి వచ్చింది నా సైకిలు రోడ్డుకు అడ్డంగా పడివున్న దేనికో గుద్దుకుంది నేనూ సైకిలూ కూడా తెలక్రిందులైపోయాము. లేచి ఒళ్లు దులుపుకుని టార్చిలైటు వేసిచూశాను

కళేబరం!—తొలి యవ్వనంలో వున్న అందమైన సిక్కుజాతిపడుచు! మనిషి చచ్చినా శరీరంలో ఇంకా వేడి చావలేదు ప్రాణం పోయేవరకూ ఆస్త్రీని చెరచటంతో ఆ హంతకులకు తృప్తి తీరలేదు యౌవనోదయంతో ఉవ్వెత్తుగా పొట మరించిన ఆ అభాగ్యురాలి స్తనాలను రెంటినీ కరకుకత్తులతో కోసివేశారు-ఆ మూపు కండరాలు అక్కడే దుమ్ములో పొరలాడుతున్నాయ్ భయంతో బయటికి గోల్లా పొడుచుకువచ్చిన కనుగుడ్లు మీది కంగారు చూపు ఇంకా అలానే నిలిచివుంది తెరచుకుపోయిన నోరు 'రెండు చుక్కలనీళ్లు పొయ్యండి' అని మూగపంజ్జాగా అర్థిస్తున్నట్టు భ్రమ గొల్పుతున్నది నెమ్మదిగా రెప్పలు రెండూ మూసివేశాను జేబురుమాలతీసి నగ్నంగావున్న ఆస్త్రీ కటిపైన కప్పాను

పంపు తిరిగిపోయిన 'హాండిల్ బార్' సరి చేసుకుని తిరిగి ముందుకు సాగాను

ఫ్రాక్టరీ గేటుదగ్గిరికి చేరవరికి 11 గంట లైంది చర్చిలోనుంచి గంటలు వినిపించుతున్నాయ్ నెమ్మదిగా సైకిలుదిగి కాలు కింద పెట్టానో లేదో—ఉరుములా నవాలుగా ఒక కేక!—

"నిల్చో!—ఏయ్!—ఎవరక్కడ?"—తుపాకి సర్దీ చీకట్లో ధగధగా మెరిసింది

"నేనే చౌకీదార్"-అంటూ నెమ్మదిగా సమాధానం చెప్పాను-జేబులో వున్న రివాల్వరు తడుముకుంటూ.

'మీరా!'—దటుక్కున తుపాకి దించేసి కోటు బొత్తాములు, తలపాగా, మీసాలూ సరిచేసుకున్నాడు నిట్టనిలువుగా నుంచుని "సలాం" అంటూ మామూలు మర్యాదపద్ధతిని సైనికవందనం చేశాడు

"చౌకీదార్!—చప్పుడు లేకుండా నెమ్మదిగా గేటు తెరు"

కాళీతీస్తూ అన్నాడు—'క్షమించండి—నేను తమకు చెప్పదగ్గవాణ్ణికాదు—కాని మీకు యింత తెగిపోయి కథవార్త నుంచా, గూండాలు, మీకోసం, యీ ఫ్రాక్టరీ చుట్టూ ఎన్నో సార్లుతిరిగిపోయారు త్రోవలో ఎక్కడన్నా కాపలా వేసివుంటే వేసివుండవచ్చు కూడా వెంటనే మరదైనా పక్కదారినైనా తప్పుకుని పారిపోండి!"

"చౌకీదార్!"—

"కాదు బాబూ!—నా మనవి వినండి—పారిపొండి—అమ్మగారికి, అధం కుధం తెలియని చిన్నతనం చిట్టిబాబు, మరీ పసికూనవు నాటా వినండి బాబూ!—వెళ్లిపొండి!"

ఒకవేపున ఆదుర్దా—మరో కవేపున అనుమానం కుర్రవాడు—కజకజా ఒణికిపోతున్నాడు

'చౌకీదార్!—యివన్నీ ఆలోచిస్తూ కూర్చునేటంత సావకాశం లేదు అయినా నీపలుకు రెండుకులే! — ఆఫీసులోనుంచి అవసరంగా కొన్ని కాయితాలు తీసుకుపోవాలి—హెడ్డాఫీసువాళ్ల ఉత్తరువు—తియ్యి తియ్యి' గేటు తియ్యి!"—

"చిత్తం"—

గేటు తెరిచాడు—నెమ్మదిగా బళ్ళి వణుక్కుంటూ, ఆఫీసు గదికాళరతీశాను టార్చిలైటు వెలుగులో కావలసిన కాయితాలేవో వెతికి తీశాను ఆ కట్టను జేబులో పెట్టుకుంటున్నాను "బాబుగారూ! కొంప పోయింది!- ఆ వెధవలు రానే వచ్చేశారు!!" అంటూ అతను కంగారుగా లోపలికి పరుగెత్తు కొచ్చాడు

మంటలు రేగుతున్న కొగడాలు చేతుల్లో పుచ్చుకుని ఒకతండా తండా ఫ్రాక్టరీకి 200 గజాల దూరంలో కట్టెదుట కనుపించారు "పాకిస్థాన్ జిందాబాద్! హిందూస్థాన్ ముర్దాబాద్!" అంటూ బొబ్బలు పెడుతున్నారు నా అంత్య ఘడియలు సమీపించాయనుకొన్నాను పక్కపిల్ల బొమ్మను గుండెలకు హత్తుకుని నిద్రపోతున్న బిడ్డ జ్ఞాపకమొచ్చాడు నా కోసం, కాయిల్లాలు తన కుడి ప్రక్కనేవేసి అట్టి పెట్టిన పక్క తలుపుకు వచ్చింది ధగధగతుల్లో చేరుకోవటానికి పందిర్లుగాయాను చౌకీదారుతో అన్నాను: అబ్దుర్ రహీం! యిన్నాళ్లుగా కలిసి ఉప్పుపులుసూతిని బ్రతికావు కంపెనీకి ద్రోహం చెయ్యవుగదా"

'సాహెబ్! పఠాన్ విడ్డను!'-అన్నాడు సగర్వంగా నిల్చుని

'సరే!- అయితే యీ కాయితాల కట్ట తీసుకో-వీటిలో చాలా ప్రధానమైన కాయితాలున్నాయ్!- ఈ కళ్లోలాలు ఆగిపోయిన తరువాత వీటిని జాగ్రతగా మన ఢిల్లీ ప్రధాన కార్యాలయానికి అందజెయ్యి

ఆ కాయితాలకట్ట తీసుకుని తన టేబుల్ జేబులో వేసుకున్నాడు

'జాగ్రత్త!'- అని తిరిగి హెచ్చరిక చేశాను.

'పఠాన్ విడ్డను సాహెబ్!' అని తిరిగి హామీ యిచ్చాడు- 'బాబూ! అయితే ఇక మీ సంగతేమిటి?' అన్నాడు

కోటు జేబులోనుంచి రివాల్వరుతీసి అతనికి చూపించాను 'అయితే' వుండండి!- ధాన్ కడపటి గట్యంతిరంగా వాడదాం- మరో చిన్ని ప్రయత్నం చేదాం, అన్నాడు. నా సైకిలు తెచ్చి ఆఫీసుగదిలో కాపేసి గదికి తాళంవేశాడు తాళంచెవి జేబులో వేసుకుంటూనే కార్ పెడ్డులో! పరుగెత్తి కల్లటి బురఖాఒకటి తీసుకొచ్చాడు 'అతిబాలవుడు ఇలానాచేతికిచ్చి త్వరగా యీ బురఖాకప్పేసుకోండి!' అనిచెప్పి పారిపోయాడు

తెలుగుసంధాను తో అపేక్షతో, కాళ్లపాయిజా జాగుండెడడ అతనికి వినిపించకుండా వుండాలని,రహీం! నీకు పెళ్లి కాలేదు కదా! ఆడవాళ్లు కనుకు నేతబురఖా యెక్కడిదీ?" అన్నాను

'ఏదో! క్షమించండి బాబూ!'—అన్నాడు—నీళ్లు పడ్డఅముఖం మీదికిబిరుసుగడ్డానికి మీసాలకూ మధ్యనుంచి చిరునవ్వు 'ఆగేల' నుని ప్రపరించింది పది సంవత్సరాల క్రిందటి అతన్ని నేను యెరుగనదును అతని చిరునవ్వు మొదటం చూచింది ఆ నాటే— అదీ మృత్యుముఖంలో నిల్చునివున్న తరుణంలో.

గూండాలు గేటుదగ్గిర చుట్టేశారు రహీం కర్జించాడు— 'ఆగండి!—ఎవరక్కడ గూండాలు ప్రతిగర్జన చేశారు 'పాకిస్థాన్! జిందాబాద్!'

రహీం తిరిగి "సలాం అలీకుం" అప్రత్యభివాదం చేశాడు అగూండా దళానికి నాయకుణ్ణని రొమ్ము విరుచుకుంటున్న ఒక యువకుడు ముందుకొచ్చి 'రహీం! ఆకాఫిర్ మీ యజమాని ఇంటికొచ్చాడు--ఎక్కడున్నాడో చూపించు' అన్నాడు

'రాలేదే!—ఆకాఫిర్ గాడు ఎన్ని గుండెల్లో ఇక్కడికి కొస్తాడు' అని తడుముకోకుండా సమాధానం చెప్పాడు రహీం

'అహా! పళ్లే చెప్పావ్!—ఈ బుర్కా యెవరూ?—గోడసీడిలో పక్కతున్న నా దగ్గిరకొచ్చి ముసుగు తొలగించటానికి ప్రయత్నించాడు.

రహీం పెద్దపెట్టున సింహంలా ఉరిమాడు 'బజ్మాత్! 'ముస్లిం కౌరత్ ఖుదా మీద పెయ్యివేస్తావ్ రా చే!—ఆరే పాకిస్థాన్‌లో యెందుకున్నావురా బజ్మాత్!'—అంటూ తుపాకి మడమతో ఒక్కపోటు పొడిచాడు

'సుహాన్ అల్లా—సుహాన్ అల్లా—అ వెధవకి బలేశక్తి వచ్చింది' అంటూ తిక్కనగూండా లంతా పగలబడి నవ్వారు

దెబ్బతగిలిన దండపెయ్యి తడుముకుంటూ ఆ గూండాలాయకుడు గులాం తిరిగిరోషంగా ప్రశ్నించాడు:

'అయితే ఆ బుర్కాలో వున్నదెవరు?'

'నా భార్య'—

'అల్లామీద ఒట్టెయ్యి'

'ఒట్టు'

'ఆ కాఫిర్ గాడు, ఇక్కడికి రాలేదన్న మాట?'—

'లేదు'—

'సైకిలుమీద యిటు రావటం చూసిన వాళ్లున్నారు'—

'అయితే వాళ్ళనేపోయి అడుగు'

గులాంకుమార్లు నుండి పోయింది "పాకిస్థాన్ జిందాబాద్!!" అని కప్పుకొట్టి అరిచాడు "కాఫిర్ స్థాన్ ముర్దాబాద్", అంటూతక్కినవాళ్ళంతా ప్రతిధ్వనించేశారు

'ఈ ఫ్రాక్టరీకి నిప్పుపెట్టండి ఆ కాఫిర్ తొత్తుకొడుకుదాల్లో దాక్షం చేయడిచస్తాడు'

ఆజ్ఞ యివ్వటమే ఆలస్యం పెట్రోలు పోసి ఫ్రాక్టరీకి నిప్పుపెట్టారు 'పాకిస్థాన్ జిందాబాద్! హిందూస్థాన్ ముర్దాబాద్!' అని వెర్రికేక లెట్టుకుంటూ బయలుదేరి వెళ్లి పోయారు అవును మరి వాళ్లు చేయవలసిన ఘనకార్యాలు ఇంకా చాలా వున్నాయ్ గాదూ!

ఆపాదమస్తకం యింకా నేను ఒణుకుతూనే వున్నాను ఫ్రాక్టరీ మండిపోతున్న జ్వాలల వెలుగులో ఆ పఠాన్‌వీరుని ముఖంవంక చూశాను మామూలుగా మడ్డిగారు తూవుంటే అతని ముఖం ఇప్పుడు ఏదో ఉజ్వలంగా కనుపించుతోంది కాని అతి శాంతంగానూ, గంభీరంగానూ మాట్లాడుతున్నాడు

'పాహెబ్! ఈ ముస్లిం ప్రాంతంనుంచి ఏదో విధంగా మిమ్మల్ని బయటికి జేరుస్తాను మీ పుణ్యమాయిరిగాని మీరుమాత్రం మళ్లీ ఈ వాయలు కళ్ళే రాబోకండి

నా చెయ్యి బుచ్చుకుని కబకబా నడుస్తున్నాడు అతని ఉక్కు పిడికిలిలో నా చెయ్యి ధగధగా మండుతోంది మేము హిందువులుండే ప్రాంతానికి చేరవగా వచ్చాం హఠాత్తుగా ఒకలారీ మలుపుదిగిరి మాముందుకు వచ్చి ఆగింది "హిందూస్థాన్ జిందాబాద్! పాకిస్థాన్ ముర్దాబాద్!"అని ఆ లారీలోవున్న జనం బొబ్బలు పెడుతున్నారు అయిదారుగురు నీళ్ళుల బ్రహ్మరాక్షసుల్లా ఆ లారీలోనుంచి బయటికి దిగారు 'పెళ్లాముని పెంటేసుకుని వెన్నెల కీకారు బయలు దేరావురా పందీ' అంటూ అందులో ఒకడు వికటాట్టహాసంగా నవ్వాడు మరొకడు జాముసుకు చించేశాడు

'ఏమిటీ! మీనాక్షి గారా!' అని తెల్ల బోయాడుఅవ్యక్తి అతనికినాకుపరిచయముండి చాలా గౌరవంగల వంశంలో పుట్టినవాడు మంచి సంస్కృతిగల పెద్దమనిషని కూడా నేనెరుగుదును లాహోరు రోటరీక్లబ్బుకు కార్యదర్శిగా పనిచేశాడు కూడా 'మీనన్ గారూ! ఏమిటిది? అన్నాడుఆశ్చర్యపడుతూ

'పర్దార్ జీ'-అని వేడుకోలుగాఆర్థించాను తుపాకిని మా ఫ్రాక్టరీ పహరావానికి—ముస్లింగూండాల చేతుల్లో నుంచి, యిప్పుడే నన్ను కాపాడి రక్షించాడు—దయవుంచి అతన్నేమి చెయ్యకండి అని చేతులుబట్టుకున్నాను

'హా! హా! హా!—' అంటూ పగలబడి పెద్దపెట్టున వికటంగానవ్వాడు ఈతురకాణ్ణి యేమి చెయ్యిద్దాంటారా? - అలా అలారీలోకి తొంగి చూడండి'

లోపలికి తొంగిచూచాను, పదిపన్నెండు మంది ముస్లిములు—ఆడవాళ్లూ, మగవాళ్లూ, పిల్లలూ జాల్లోపడున్నారు కాళ్లూ చేతులూ కాళ్ళతో కట్టేసి వున్నాయ్

'చూశారూ! వాళ్లందరికీ విందుచెయ్యబోతున్నాం' అన్నాడు ఆమొదటి పెద్ద మనిషి, వికటహాసంగా-మళ్ళీ తుణంలో రుద్రమూర్తిలాలేచిరిహీనుని మెడబట్టుకున్నాడు.

'పర్దార్ జీ!—కాస్త వామాట వినండి' అని మళ్ళీ చేతులు బట్టుకు బ్రతిమిలాడాను అతను ముస్లిం అనేమాట నిజమే—కాని 'అతను ఒకహిందువుప్రాణాన్ని కాపాడాడు అనూట మరిచిపోకండి'—

'ఎచ్చే! మరిచిపోతాడుటండీ మీ జర్రిగానీ—మరిచిపోవటాలూ, క్షమించటాలూ యివన్నీ యేనాడో పోయినై మీనన్!జీ ఇంతపాటి దగ్గరికి తీసుకుని, నేను యిప్పటికి ఒక యిరవై సంవత్సరాలనుంచి ఒక ముస్లిం కుర్రాణ్ణి పెంచాను వాడు నేను యింట్లో లేకుండా చూచి తన స్నేహితుల్ని తీసుకొచ్చి నాభార్యనూ నాముగ్గురు కూతుళ్ళనూ హత్యచేశాడు ఆ కేవాలు ఇంకా నాయిల్లో అలా నేపడివున్నాయ్—కావలిస్తే అటువెళ్లి చూడండి మీనన్‌జీ! ఇది దయా దాక్షిణ్యాలకు అవకాశమున్న సమరంకాదు - రక్తానికి రక్తం - ప్రాణానికి ప్రాణం-మరో గత్యంతరం లేదు'అ—యన ఆవేశంతో గజగజాచారిలా ఒణికిపోతున్నాడు.

'మద్రాసీ అయినా-మహమ్మదీయుడైనా రెండూ ఒకటే - ఇద్దరికీదాఖా నేను కనుక్కుంటా వాగండి' 'అంటూ మరొక తిక్కయువకుడు తుపాకితో పహారీలోనుంచి బయటికిదూకాడు

'కోడు మయ్యి!-' అంటూ ఆ నాయకుడు ఆ యువకుడికి అడ్డంవచ్చి అవేళాడు మళ్లీ నాదగ్గరికి ఇలా అన్నాడు - 'మీనన్ గారూ! మీరు దక్షిణాదినుంచివచ్చారు,దక్షిణాదికి వెళ్లిపోండి'—

'అయ్యా!' అంటూ కాళ్లావేళ్లాబడి బ్రతిమిలాడుతున్నాను- రహీం అడ్డం వచ్చి నన్ను యిరవలికి లాగాడు-'మీరు అవసరంగా వాకోసం బిగిలా పడకండి-రహీం పఠాను విడ్డ!- పఠానుపీరుడికి పుట్టాడు మృత్యువునుచూసి వాతింండి యెన్నడూ జంకిన పాడుబోతుకాదు—ఇలా యీకాగితాలు తీసుకోండి!-' కోటూపాగా పరిచేసుకునినిట్టనిలవుగా ఆకాశంలోకి నిల్చున్నాడు మూపుల పద్ధతిని నా వంకతిరిగి సైనిక వందనంచేసి, కాయితాలకట్ట నా చేతికిచ్చాడు పెంగున ఒక్కదూపు పనక్క దూకాడు

'కాఫిర్ వెధవల్లారా! కాసుకోండి!' అని సవాలుచేసి రివాల్వరు మీట నొక్కాడు ఒక నిక్కు రాలిపోయాడు మరొకబ్బ మరో నిక్కు—మరోబ్బ మూడోనిక్కు అవతలబాళ్లల్లో నుంచి ఒకదఫా మూడు గుండ్లు దూసుకువచ్చినై పఠాన్‌చేతిలోనుంచి రివాల్వరు జారి క్రింపబడిపోయింది - క్రిందమూలిపోతూఉపిరితిత్తులలోవున్న శక్తినంతా జుంబించుకొని ఆకాశం అద్దుపోయేట్టు బొబ్బపెట్టాడు- 'పాకిస్థాన్ జిందాబాద్!'-

[మళయాళీమాతృకకు అనువాదం]

"ఆడబ్రతుకు" చిత్రంలో త్రిరంజని, మల్లిక

సినిమా

జనతా (పల్లావరం) 'సంసారం' తెలుగు
కాసినో 'పాతాళభైరవి' అరబం
పన్ 'అపూర్వ సహోదరులు' ,,
గెయిటీ, సరస్వతి, బ్రాడ్‌వే } విచ్చుగత్తె ,,
హారగన్, క్రౌన్ } 'ఒకరాత్రి' ,,
కపాలీ 'మర్మయోగి' ,,
కినిమాసెంట్రల్ తుపానురాణి
అశోక్ 'జాదూ' (హిందీ)
పెలెస్టు 'ఆఫ్‌సవ' ,,
స్టార్ 'పబ్‌నమ్' ,,
మహారాణి పీప్‌మహల్
బెల్లింగ్టన్ 'దిన్‌రాత్' ,,
ప్రభాత్, పాకర్ } 'మధుబాల' ,,
చిత్రా 'ఆకాష్'
New Globe Desert Hawk
Midland Tarzan Escapes
Minerva Malaya
New Elpinstone Pigmy Istand

మధుబాల

'రంజిత్'వారు నిర్మించిన ఈ చిత్రంలో మధుబాల, దేవ్‌ఆనంద్ ప్రధాన పాత్రలు నిర్వహించారు దర్శకులు శ్రీ ప్రహ్లాదదత్ చిత్రంలో మంచి మంచిపాటలు చాలావున్నాయ్ డబ్బుగల పెద్దయింటి పడుచు ఒక బీదవాణ్ణి ప్రేమించి పెళ్లిచేసుకుంటుంది అదీ యీ చిత్రంలోని కథా వస్తువు కథాసంవిధానం వాస్తవిక పరిస్థితులకు విరుద్ధంగావున్నా చిత్రం ఆహ్లాదదాయకంగా నేవుంది

వారఫలాలు

జూన్ 10 వ తేదీ మొదలు
16 వ తేదీ వరకు

శ్రీ రావినూతల ఆంజనేయులు

గ్రహస్థితి

రవి 15 ఉదయంవరకు కుజబుధులతో (వృషభం) తర్వాత (మిథునం) గురువు (మీనం) శుక్రుడు (కటకం) శని (కన్య) రాహువు (వృశ్చికం) చంద్రుడు (కటక, సింహం, కన్య, తులల్లో)

గ్రహరాశ్యంతరయోగములు

10 కుజరాహు (శేంద్రం) 12 బుధశుక్ర (త్రికకాదశం) 14 కుజనెప్ట్యూన్ (కోణం) 15 గురుబుధ (త్రికకాదశం) 16 బుధరాహు (శేంద్రం).

మార్కెట్టు మార్పులు

వెండి-బంగారాలు 11, 12 స్వల్పతేజీ 18, 14 రెండు వైపులా 15 అభివృద్ధి 16 నిలకడ

వాటాలు తాత్కాలికప్రస్తుత్వం కొంచెం తగ్గి మరల హెచ్చుతగ్గులు పసుపు మందంలో యుంటుంది చేయకనగలు, అనిశెలూ, నూనెలూ హెచ్చి తిగ్గుతగ్గి

మీలగ్న (రాశి) ఫలాలు

మేషం (అశ్వని, భరణి, కృత్తిక 1 పాదం)

ఈ వారంలో 18 ఉదయం వరకు వృత్తి వుద్యమాల్లో ముఖ్య కార్యక్రమం సదుపదు ఆరోగ్యం కూడ తగ్గుతుంది సంఘంలో అభిప్రాయభేదాలు ఏర్పడుతుంది 13, 14 ల్లో ముఖ్యపరిష్కారాలూ నూతన యత్నం లాభించకలవు లాభకరమైన ప్రయాణం చేస్తారు 15, 16 వ్యాపార స్వాస్థ్యలేమనులు లాభించకలవు శుభ పుణ్యకార్యాలు నెరవేరుతుంది ఆప్తుల సహాయం కలుగుతుంది

వృషభం (కృత్తిక 2, 3, 4 రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

ఈ వారంలో 10 వస్త్రాలూ, వస్తువులూ కొనడం కలుగుతుంది 11 12 ల్లో వృత్తిలో క్రమ ఎక్కువ ఫలితం తక్కువ 13,14 ల్లో విశ్రాంతియుండదు విసుగు కలుగుతుంది వ్యాపారస్వాస్థ్యలేమన్లలో అత్యంత జాగ్రత్త అవసరం కష్టనష్టాలకు మేలు ఎక్కువ 15, 16 ల్లో సంఘ రాజకీయాల్లో ప్రతికూలతను మిందకలుగుతారు వ్యాపారం లాభించకలదు 10 శుభవార్త

మిథునం (మృగశిర 3, 4 పాదాలు ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు)

